తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ శనవారం 18 - 07 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 2

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలది కీలకపాత్ర

- పనకబండ గ్రామంలో 8 సీసీ కెమెరాల ఏర్పాటు
- ప్రారంభించిన సీఐ వెంకటేశ్వర్లు



**ప్రజావారధి/మోత్కూరు**

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలతో కీలకపాత్ర అని మోత్కూరు సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో శాలిమార్ హెచరీస్ కంపెనీ సహకారంతో ఏర్పాటు చేసిన 8 సీసీ కెమెరాలను శుక్రవారం సర్పంచ్ లోతుకుంట రేణుకఅనిల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, గ్రామ రక్షణలో ఎంతో దోహదపడతాయన్నారు. ఏదైనా నేరం జరిగినా, ప్రమాదం జరిగినా సీసీ కెమెరాలో రికార్డ్ అయిన వివరాల ఆధారంగా త్వరగా సమస్యను పరిష్కరించవచ్చన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు ముందుకొచ్చి గ్రామ రక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజలంతా సహకరించాలని కోరారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేసిన సర్పంచ్ రేణుకఅనిల్‌ను అభినందించారు. అనంతరం సీఐ వెంకటేశ్వర్లును సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లోతుకుంట రేణుకఅనిల్, ఉపసర్పంచ్ రాధారావు మల్లేశం, ఎస్ఐ సతీష్‌కుమార్, ఏఎస్ఐ వెంకన్న, వార్డు సభ్యులు బొటిక ధనంజయ, పంచాయతీ కార్యదర్శి అలివేలు, గ్రామస్తులు బత్తిని మహేష్, నల్లపోగుల వెంకన్న, వడ్డేపల్లి పరశురాములు, పొన్నెబోయిన నర్సయ్య, కారుపోతుల చంద్రయ్య, వల్లందాస్ భాషా, ఎండి.అక్బర్, పంగ యాకసామి, ఓర్సు వెంకటేష్, బుశిపాక సైదులు, నల్ల లింగయ్య, గట్టు స్వామి, రాంపాక నర్సయ్య, మహేశ్వరం నికిత, బత్తిని మల్లేష్, ఓర్సు నర్సింహ, పైళ్ల మత్స్యగిరి, ముక్కామల నర్సింహ, ముక్కామల రాజమల్లు, సిబ్బంది యాదగిరి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీసీ మహిళను అవమానించడమంటే

# బీసీ సమాజాన్ని అవమానించడమే

- శివచరణ్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి
- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించాలి
- శ్రీకృష్ణ యాదవ సేవాసమితి మెంబర్ మధుసూదన్ యాదవ్

ప్రజావారధి/మోత్కూరు

బీసీ సామాజికవర్గానికి చెందిన సీనియర్ మహిళా నాయకురాలు ఈశ్వరమ్మయాదవ్‌పై యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని శ్రీకృష్ణ యాదవ సేవాసమితి మెంబర్ గుదే మధుసూదన్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమేనని, వ్యక్తిగత దూషణలకు దిగి బీసీ మహిళ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం తగదన్నారు. బీసీ మహిళను అవమానించడమంటే బీసీ సమాజాన్ని అవమానించడమేనన్నారు. బీసీ మహిళను లక్ష్యంగా చేసుకుని దూషించి యావత్ బీసీ సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారన్నారు.



మహిళల గౌరవం గురించి వేదికలపై గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు తమ పార్టీ నాయకుడు బీసీ మహిళపై అసభ్యకరంగా మాట్లాడితే ఎందుకు మౌనంగా ఉంటున్నారని, మహిళల పట్ల కాంగ్రెస్‌కు ఉన్న గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. శివచరణ్ రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని ఈశ్వరమ్మ యాదవ్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని, కాంగ్రెస్ అధిష్ఠానం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి ఆయన్ను తొలగించాలని డిమాండ్ చేశారు.